


# మనం

చిత్తూరు | తిరుపతి

గురువారం 02 ఏప్రిల్ 2026


4 పేజీలు





# వైభవంగా తుంబురు తీర్థ ముక్కోటి

- తీర్థ స్నానమాచరించిన 12, 235 మంది భక్తులు





తిరుమల,ఏప్రిల్ 1,మనం న్యూస్:తిరుమలలోని శేషాచల అడవుల్లో ప్రముఖ తీర్థంగా భాసిల్లుతున్న తుంబురు తీర్థ ముక్కోటిలో మార్చి 31 మరియు ఏప్రిల్ 01 తారీఖుల్లో 12 వేల మందికి పైగా భక్తులు పాల్గొని తీర్థ మార్చిస్నానాన్ని ఆచరించారు.టీటీడీ విస్తృత ఏర్పాట్లుటీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి ఆదేశాల మేరకు అధికారులు తుంబురు తీర్థానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం పెద్ద ఎత్తున టీటీడీ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా మార్చి 31వ తేదీ ఉదయం 6 గంట ల నుండి నిరంత రాయంగా అన్న ప్రసాదాలు, మజ్జిగ, తాగునీరు భక్తులకు శ్రీవారి సేవకులు పంపిణీ చేశారు.ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో భక్తులు భోజనం చేసేందుకు వీలుగా అవసరమైన షెడ్లు, మార్గమధ్యంలో నిచ్చెనలు, తాగునీటి కొళాయిలు ఏర్పాటు చేశారు. దీర్ఘకాలిక వ్యాధులు, ఆస్తమా, స్థూల కాయం, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడే వారిని, 12 ఏళ్ల లోపు పిల్లలను తీర్థానికి అనుమతించలేదు. పాప వినాశనం వద్ద పార్కింగ్ సమస్య కారణంగా భక్తులను ఆర్టీసీ బస్సులలో మాత్రమే అనుమతించారు. తుంబురు తీర్థానికి అటవీ మార్గంలో వెళ్ళే సమయంలో భక్తులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రేడియో మరియు బ్రాడ్ కాస్టింగ్ విభాగం ఆధ్వర్యంలో నిరంతరాయంగా ప్రకటనలు చేశారు.

ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో తుంబురు తీర్థం, పాపావినాశనం వద్ద పారిశుద్ధ్యానికి పెద్దపీట వేస్తూ అదనపు సిబ్బందిని నియమించారు. అత్యవసర పరిస్థితుల్లో భక్తులకు సేవ ల ందించేందుకు అంబులెన్స్ లను, పారామెడికల్ సిబ్బందిని అవసరమైన మందులు అందుబాటులో ఉంచారు. మరోవైపు టీటీడీ భద్రతా విభాగం, పోలీసులు, అటవీశాఖ సిబ్బంది కలసి పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.టీటీడీ కల్పించిన అన్నప్రసాదాలు, తాగునీరు, ఇతర ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.టీటీడీ చేసిన ఏర్పాట్లను వివిధ విభాగాధిపతులు పర్యవేక్షించారు.




## వైభవంగా ముగిసిన శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాలు

తిరుమల, ఏప్రిల్ 1,మనం న్యూస్:తిరుమల శ్రీ వారి ఆల యం వెనుక వైపు గల వసంతోత్సవ మండపంలో గత మూడురోజులపాటు అంగరంగ వైభవంగా జ రిగిన సాలకట్ల వసంతోత్సవాలు బుధవారం కన్నులపండుగగా ముగిశాయి.తొలిరోజు, రెండవరోజు శ్రీ మలయప్పస్వామివారు తన ఉభయదేవేరులతో క లిసి వసంతోత్సవంలో పాల్గొనగా చివరిరోజున శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పతో బాటుగా శ్రీ సీతారామలక్ష్మణ సమేత ఆంజనేయస్వామివారు, శ్రీరుక్మిణీ సమేత శ్రీకృష్ణస్వామివారు వసంతోత్సవ సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఆద్యంతం నేత్రపర్వంగా సాగింది.మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు. ఒకే వేదికపై సమస్త మూలవరులను దర్శించిన భక్తులు తన్మయత్వంతో పులకించారు.అదేవిధంగా ప్రతినెలా పౌర్ణమినాడు తిరుమలలో నిర్వహించే గరుడుసేవను వార్షిక వసంతోత్సవాల కారణంగా టీటీడీ రద్దు చేసింది.ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయ ర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, పేష్కార్ రామ కృష్ణ, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యుల ఆరోగ్య పాలన నిర్వహణ కర్తలు మహిళ్లే.

- వెండితెర వ్యాఖ్యత కనకాల సుమ.
- బంధు గణంతో సంబంధం, బాంధవ్యాలు నిర్వహించడంలో మహిళదే ప్రధాన పాత్ర.
- వెండి తెర వ్యాఖ్యత కనకాల సుమాకు శ్రీ శక్తి పుష్కరం ప్రధానం.

రామచంద్రాపురం : నేటి సమాజంలో మహిళలే కుటుంబంలోని సభ్యుల ఆరోగ్య పాలనా నిర్వహణ కర్తలుగా వ్యవహరించాలని వెండితెర వ్యాఖ్యత కనకాల సుమ అభి వర్ణించారు. బుధవారం మండలంలోని రాయల చెరువు ఈశాన్య సరిహద్దులో సద్దుల పర్వత పాదపీఠంలో "నారీ ఏవ నారాయణీ" నినాదంతో నిర్వహిస్తూ ఉన్న శ్రీ శక్తి పీఠంలో ఆరవ వార్షిక బ్రహ్మోత్సవ కుంభాభిషేక మహోత్సవాలలో సుమకు శ్రీ శక్తి పురస్కార అవార్డును అందజేశారు. కుర్తాళం పీఠాధిపతి సిద్దేశ్వరానంద భారతి మహా స్వాముల వారి ఆశీస్సులతో, శ్రీ శక్తి పీఠాధిపతి మాతాజీ రమ్యానంద భారతి స్వామిణి వారి ఆధ్వర్యంలో శ్రీ శక్తి పీఠం బ్రహ్మోత్సవ కుంభాభిషేకం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు . వివిధ రంగాలలో తమదైన శైలిలో రాణిస్తూ ఉన్న మహిళలకు శ్రీ శక్తి పీఠం ద్వారా "శ్రీ శక్తి మహిళా "అవార్డు అందించడం ఆనవాయితీగా వస్తున్నది. అందులో భాగంగా సుమ కనకాలకు బుధవారం అవార్డును ప్రధానం చేశారు. అర్చక స్వాములు వేకువ జామున శ్రీ శక్తి పీఠం లోని శ్వేత వారాహి దేవి,మరకత కాళికాదేవి ,సపరివార దేవతలను సుప్రభాత సేవతో మేల్కొలిపి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. రుత్వికులు వేదమంత్రాలతో నవగ్రహ శాంతి హోమం నిర్వహించారు.శ్రీ శక్తి పీఠానికి చేరుకున్న సుమా కనకాలకు పీఠం నిర్వాహకులు అర్చకులు పూర్ణకుంభంతో అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం సుమ పీఠంలోని దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. సుమ పీఠం ఆవరణలో నిర్వహించిన సువాసిని పూజలో పాల్గొన్నారు. కుర్తాళం పీఠాధిపతి సిద్దేశ్వరానంద మహా భారతి స్వామి,శ్రీ శక్తి పీఠాధిపతి మాతాజీ రమ్యానంద భారతి స్వామిణీ లు శ్రీ శక్తి పుష్కర అవార్డును సుమా కనకాలకు అందజేసి ఆశీర్వదించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ భగవంతుడు ఉంటాడన్నది వాస్తవం అన్నారు. మహిళలు జగతికే మూలమని చెప్పారు. మహిళ తాను సమయపాలన పాటిస్తూ కుటుంబ సభ్యులను కూడా సమయపాలన పాటించే విధంగా బాధ్యతలు నిర్వహిస్తుందని తెలిపారు. సంబంధ బాంధవ్యాల నిర్వహణలో మహిళ నిర్వహించే పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. మహిళ ఓ పెద్ద ఆర్థిక వేత్త అని, కుటుంబ నిర్వహణలో ఎంతో గొప్పగా పనిచేస్తుందని మహిళా శక్తిని ఆమె కొనియాడారు. నిత్యజీవితంలో కుటుంబ సభ్యులందరికీ మానసిక ఒత్తిడిని తగ్గించటంలో గొప్ప మానసిక సంరక్షకురాలుగా మహిళ పనిచేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. మన ధర్మంలో చెప్పిన విధంగా మహిళలందరూ తమ తమ కర్తవ్యాలను నిర్వహిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఇంతటి ప్రశాంత వాతావరణంలో శ్రీ శక్తి పీఠాన్ని నిర్వహించటం అభినందనీయ మన్నారు. భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందించి అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ శక్తి పీఠ కార్యదర్శి చంద్రశేఖర్, పరిపాలనాధికారి శ్రీకాంత్, కార్యనిర్వహకులు ప్రసాద్, పెద్ద ఎత్తున మహిళ భక్తులు పాల్గొన్నారు.



## గంగమ్మ గుడి లో ఘనంగా చండీ హోమం

- చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్ .
- కార్యనిర్వహణాధికారి ఎ. జయకుమార్

తిరుపతి ఏప్రిల్ 1 మనం న్యూస్ : శ్రీ తాతయ్యగుంట గంగమ్మ దేవస్థానం నందు ఈ బుధవారం అనగా 01-04-2026 వ తేది పౌర్ణమి సందర్భముగా చండీ హోమము వైభవముగా నిర్వహించడమైనది. ఈ పూజా కార్యక్రమములో పులిగోరు మురళీకృష్ణారెడ్డి మరియు నగరపాలకసంస్థ అదనపు కమీషనర్ శారదా దేవి , ఆలయ పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు. మరియు ఈ కార్యక్రమములో పాల్గొన్న భక్తులందరికీ అమ్మవారి ప్రసాదములను అందజేయడము జరిగినదని ఆలయ చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్ మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ. జయకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# వసతి గృహాల్లో ఉన్న విద్యార్థుల ఆరోగ్యం, చదువు విషయంలో జాగ్రత్త వహించండి

- రాత్రి వేళల్లో వసతి గృహాలలో భద్రతపై తగు చర్యలు చేపట్టండి
- అసిస్టెంట్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు విధిగా వారానికి నాలుగు హాస్టల్స్ ను తనిఖీ చేయాలి.
- వసతి గృహాలలో పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించండి : జిల్లా కలెక్టర్



చిత్తూరు ఏప్రిల్ 1,మనంన్యూస్ : పేద పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వం పై నమ్మకంతో వారి పిల్లలను వసతి గృహాల సంరక్షణలో ఉంచడం జరుగుతుందని అలాంటి పిల్లల చదువు, ఆరోగ్యం పై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పని చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, మౌలిక వసతుల కల్పనపై అసిస్టెంట్ వెల్ఫేర్ ఆఫీసర్లు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ లతో వసతి గృహాల నిర్వహణ సంబంధిత అంశాలపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎస్సీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు శంకర్, సాంఘిక సంక్షేమ అధికారిరబ్బానీ భాష, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూపేద పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వం పై నమ్మకంతో వసతి గృహాల సంరక్షణలో వారి పిల్లలను ఉంచడం జరుగుతుందని అలాంటి పిల్లల చదువు, ఆరోగ్యం పై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి మరింత బాధ్యతతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. వసతి గృహాలలో ఉండే విద్యార్థిని, విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. ప్రతి నెలా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, పి హెచ్ సి పరిధిలోని బాలికలు వసతి గృహాలను మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు తరచుగా పరిశీలించి బాలికలకు అవసరమైన వైద్య సేవలు అందించి వారి సందేహాలను నివృత్తి చేయాలని ఆ దిశగా వైద్య ఆరోగ్యశాఖతో సమన్వయం చేసుకొని పని చేయాలన్నారు. విద్యార్థులకు సురక్షితమైన తాగునీరుని అందించేలా తాగునీటి ట్యాంకర్లను పంచాయతీ సెక్రెటరీతో సమన్వయం చేసుకొని శుభ్రం చేయించాలన్నారు.వసతి గృహాలలో పిల్లల భద్రతకు సంబంధించి నిర్లక్ష్యానికి తావివ్వరాదని అన్ని వసతి గృహాలలో వార్డెన్ లు రాత్రిపూట ఎంతవరకు ఉన్నది నిర్ధారించేలా జిల్లా సాంఘిక సంక్షేమ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు.బంగారుపాళ్యం, పలమనేరు మరియు కార్వేటినగరం ప్రాంతాలలో ఉన్న కొన్ని సాంఘిక సంక్షేమ హాస్టళ్లను స్వయంగా సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించనున్నట్లు కలెక్టర్ గారు తెలిపారు. తన దృష్టికి వచ్చిన సమస్యలపై పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. అదేవిధంగా, చిత్తూరు, పలమనేరు మరియు కార్వేటి నగరం ప్రాంతాలలో ఉన్న హాస్టళ్లను సంబంధిత డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పంచాయతీ రాజ్ (డిఇపిఆర్) వెంటనే పరిశీలించి, అవసరమైన మరమ్మత్తు మరియు నిర్వహణ పనులను అత్యవసర ప్రాధాన్యతతో చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ బాలుర సాంఘిక సంక్షేమ హాస్టల్, కుప్పంలో తగిన సౌకర్యాలు లేని దృష్ట్యా, హాస్టల్ను సజావుగా నిర్వహించేందుకు మరియు విద్యార్థులకు మెరుగైన వసతి, మౌలిక సదుపాయాలు కల్పించుటకు ప్రాజెక్టు డైరెక్టర్, కడా, కుప్పం వారి సహకారంతో అనుకూలమైన అద్దె భవనాన్ని గుర్తించాలని సహాయ సాంఘిక సంక్షేమ అధికారిని కలెక్టర్ గారు ఆదేశించారు.సాంఘిక సంక్షేమ శాఖ సంక్షేమ వసతి గృహాల అధికారులు బాధ్యతగా పనిచేయాలి, విధులలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదు, బాధ్యతగా మీ విధులు నిర్వర్తించాలి. జిల్లాలో వివిధ సంక్షేమ వసతి గృహాలకు ఎల్పిజి గ్యాస్ కొరత లేకుండా చర్యలు చేపట్టాలని జిల్లా సివిల్ సప్లై అధికారికే ఆదేశాలు జారీ చేశారు, జిల్లాలో వివిధ అంగన్వాడి కేంద్రాలలో ఆయా పోస్టులు భర్తీ కొరకు ప్రతిపాదన సిద్ధం చేయాలని ఐ సి డి ఎస్ పి డి ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంక్షేమ వసతి గృహాల వార్డును తదితరులు పాల్గొన్నారు



## శ్రీ ముత్యాలమ్మ జాతర ఏర్పాట్లపై అధికారుల క్షేత్ర పర్యటన

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 1 (మనంన్యూస్): శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి అనుబంధ దేవాలయమైన శ్రీ ముత్యాలమ్మ దేవాలయంలో తేది ఏడు నుండి తొమ్మిది ఏప్రిల్ వరకు మూడు రోజుల పాటు నిర్వహించనున్న జాతర సందర్భంగా ఉత్సవాల ఏర్పాట్లపై ఆలయ కార్యనిర్వాహణాధికారి వెంకటేశులు సంబంధిత అనుబంధ ఆలయాల విభాగం మరియు ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి క్షేత్ర పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా జాతర ఏర్పాట్లపై ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. కార్యక్రమంలో అనుబంధ ఆలయాల సహాయ కార్యనిర్వాహణాధికారి హేమమాలిని, పర్యవేక్షకులు రవి, గుమాస్తా లక్ష్మయ్య, ఇన్ చార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి, సహాయ ఇంజనీర్ వేణుగోపాల్ రెడ్డి, అసిస్టెంట్ స్థపతి కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరి పాల్గొన్నారు.




రిలే నిరాహార దీక్షలు అన్నమయ్య జిల్లాలో విజయవంతం




## డయాబెటిస్ చికిత్స చేయించుకున్న వ్యక్తికి ఎన్టీఆర్ భరోసా నూతన పింఛన్ పంపిణీ:!

పూతలపట్టు ఏప్రిల్ 1 మనం న్యూస్ : చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు డయాబెటిస్ చికిత్స పొందిన వ్యక్తికి బుధవారం ఎన్టీఆర్ భరోసా నూతన పెన్షన్ను తెలుగుదేశం పార్టీ నాయకులు గుంటూరు మురళి అతనికి అందించారు యువ గళం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన మాట ప్రకారం అతనికి నూతన పెన్షన్ మంజూరు చేయడం జరిగింది అందరకు నారా లోకేష్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రుణపడి ఉంటానని బాధ్యతలు ఆనందం వ్యక్తం చేశారు అతనితోపాటు కృష్ణారెడ్డి , హమీద్ భాష ,తదితరులు ఉన్నారు.

## కేంద్రం ప్రభుత్వం తీసుకుని వచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేయాలి




కార్మికుల పోరాడి సాధించకున్న 29 కార్మిక చట్టాలను అమలు పరచాలి. ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్ ఈరోజు దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని కోరుతూ ఈరోజు దేశవ్యాప్తంగా బ్లాక్ డే గా నిర్వహించాలని ఏఐటియుసి కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు నగరిలో కూడా ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ ఏఐటీయూసీ నాయకులు మురళి అధ్యక్షతన అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్పొరేటర్ శక్తులకు అనుకూలంగా తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ వల్ల కార్మికులు అనేక నష్టాలు గురి అవుతారు . భారతదేశ కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బ్రిటిష్ కాలం నుంచి అనేక పోరాటాలు చేసి ప్రాణ త్యాగం చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను ఈరోజు కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు దాసోహం అయ్యి కార్మికుల హక్కులను కాలరాస్తూ ఈ లేబర్ కోడ్స్ ను తేవడం జరిగింది. దీనివలన కార్మికులకు ఉద్యోగ భద్రత ,వేతనాలు పెంపు చట్టం,, బోనస్ చట్టం ఈఎస్ఐ చట్టం గ్రాజువటీ చట్టం వేతనాలు కోసం ఉద్యోగ భద్రత కోసం జరిగే సమ్మెలో నిషేధించబడతాయి యూనియన్లు పెట్టుకోవాలన్నా పూర్తిగా నిషేధించబడతాయి కార్మికులు బానిసల్లంగా మార్చే ఈ లేబర్ కోడ్స్ రద్దు చేయాలని లేని పక్షంలో కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని , కేంద్రానికి మద్దతు తెలియపరుస్తున్న రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం కార్మికుల కు పని గంటలు పెంచడం రాత్రుల్లో షాపులు ఓపెన్ చేసి మహిళా కార్మికులు కూడా నైట్ డ్యూటీలు చేయడానికి సమర్థించడం దుర్మార్గ చర్య , పట్టపోగలే మహిళలకు భద్రత కరువు అవుతున్న సందర్భంగా వారికి భద్రత ఎవరు కనిపిస్తారని డిమాండ్ చేస్తున్నా ం ఎప్పటికైనా కేంద్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ ఏఐటీయూసీ నాయకులు మురళి భాష నాగరాజు రాజేంద్ర ప్రసాద్ చిన్న గోవిందరెడ్డి యువజన సంఘం నాయకులు మొత్తం జేమ్స్ సతీష్ లోకయ్య పాల్గొన్న కార్మిక సంఘం నాయకులు

## అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్ సభ ఆమోదం హర్షం: సురేంద్ర కుమార్



చిత్తూరు ఏప్రిల్ 1 మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్ సభ ఆమోదం పొందడంతో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వి.సురేంద్ర కుమార్ హర్షం వ్యక్తం చేశారు.దీంతో ఈ బిల్లు గురువారం రాజ్యసభ ముందుకు వెళ్లనుంది.ఈ బిల్లుపై చర్చ సందర్భంగా పలువురు మంత్రులు, ఎంపీలు మాట్లాడారు. వైకాపా పార్టీ తప్ప దేశంలోని ఇతర పార్టీలు అన్ని అమరావతి చట్ట బద్ధత బిల్లు కు సంపూర్ణ మద్దతు ఇచ్చాయి.లోక్ సభ లో అమరావతి చట్టబద్ధత బిల్లు కు వైకాపా మద్దత్తు ఇవ్వకుండా , వ్యతిరేకిస్తూ లోక్ సభ నుండి వాకౌట్ చేయడం చారిత్రాత్మక తప్పిదంఅని తెలిపారు.జగన్మోహన్ రెడ్డి , వైకాపా మరోసారి అమరావతి పై విషం చిమ్మి తమ వ్యతిరేకతను స్పష్టం చేసారు.ఇక ఎవ్వరు ఎన్ని కుట్రలు చేసినా అమరావతిలో రాజధానిని అడ్డుకోలేరు . కదిలించలేరు .గురువారం రాజ్య సభలో ఈ బిల్లు ఆమోదం పొందడం ఖాయం . ఆ తర్వాత గౌరవ రాష్ట్రపతి గారి ఆమోదం పొంది చట్ట రూపం దాలుస్తుంది .2024 జూన్ 2 నుండి అమరావతి ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా గుర్తింపు పొంది , శాశ్వత రాజధాని గా యుంటుంది. లోక్ సభ లో అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందటం పట్ల తెలుగు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## పింఛన్ల పంపిణీలో పాల్గొన్న జనసేన నాయకులు నవీన్ కుమార్



శ్రీకాళహస్తి,ఏప్రిల్ 1, మనం న్యూస్:ఎన్డీఏ కూటమి భాగస్వామ్యం తో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా, జనసేన పార్టీ నాయకుడు పసుపులేటి నవీన్ కుమార్ పాల్గొన్నారు. శ్రీకాళ హ స్తి పట్టణంలోని బహదూర్ పేట 7వ వార్డు, పోస్ట్ ఆఫీస్ వీధిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వృద్ధులు, వికలాంగులు మరియు అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి నెల మొదటి తేదీన ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేయడం ద్వారా ప్రభుత్వం ప్రజలకు సులభంగా సేవలు అందిస్తోందని తెలిపారు. ఈ విధానం ద్వారా వృద్ధులకు ఆర్థిక భరోసా కలుగుతోందని పేర్కొన్నారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ముఖ్య లక్ష్యంగా పెట్టుకుని ఇలాంటి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోందని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు కట్టుబడి ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం కమనీయం

- కన్నుల పండగల వీక్షించి తరించిన పులకరించిన భక్తులు.
- శ్రీరామ నామ స్మరణతో మారు మ్రోగిన కళ్యాణ వేదిక.





పీలేరు ఏప్రిల్ 1 మనం న్యూస్: పీలేరు మండలం దొడ్డిపల్లి గ్రామం ఆకులవారిపల్లి లో ప్రశాంతమైన వాతావరణంలో పించా నది ఒడ్డున నిర్మితమైన శ్రీ సీతారాముల ఆలయంలో బుధవారం ఆంధ్ర భద్రాచలం ఒంటిమిట్టలో పీలేరు ఆకులవారిపల్లి రామాలయంలో రాములోరి కళ్యాణోత్సవం ఒకేసారి ఒకే నక్షత్రంలో జరిగాయి. ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు . హోమంలో ఉభయదారులైన చంద్రశేఖర్ పార్వతి మనోహర రాధా, హరి శోభదంపతులు కూర్చుని హోమం నిర్వహించారు. అనంతరం సీతారాముల వారికి కనీవినీ ఎరగని రీతిలో భక్త జన సందోహం మధ్య పురోహితులు వేదమంత్రోచరణ మంగళ వాయిద్యాలు మధ్య సీతారాముల పుట్టుపూర్వోత్తరాలు వంశపారంపర్యాలు కళ్యాణం అటు మూడు తరాల వంశాలు గురించి ఇరువురి గోత్రాల కన్యాదానం భూదానం గోదానం హిరణ్య దానం రాములోరి లక్షణాలు ఒకే మాట ఒకే బాణం ఒకే పత్ని తండ్రి మాట జవదాటిని వీరుడు గ్రామ గ్రామాన వెలసిన రాములు అందరికీ ఆదర్శమూర్తి అన్నదమ్ములు ఎలా ఉండాలి స్నేహితులు ఎలా ఉండాలి తల్లిదండ్రులతో ఎలా మెలగాలి అనే దాని గురించి శ్రీరామచంద్రుల వారి నీ ఆదర్శంగా తీసుకొని సమాజంలో మెలగాలని క్లుప్తంగా వివరించారు. చలవ పందిళ్లు మధ్య వడపప్పు పానకాలు మధుపర్క నివేదన లాంటి కళ్యాణం తంతు వివరిస్తూ శ్రీరాములవారు సీతమ్మ మెడలో మంగళ సూత్రాన్ని ధరించారు. అనంతరం ముత్యాల తలంబ్రాలు ఇరువురుకి చదివింపులు పండగ వాతావరణంలో జరిగింది. అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు మేళతాళంలో డప్పు వాయిద్యాలు కోలాటాలు చెక్కభజనలు బాణాసంచా పేల్చి డిజె సౌండ్ లతో రాముల వారి ఊరేగింపు కార్యక్రమం వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆకులవారిపల్లి విశేషమేంటంటే శ్రీరామనవమి రోజున కాకుండా ఒంటిమిట్ట రామాలయంలో కళ్యాణం జరిగే రోజున ఇక్కడ స్వామివారి కళ్యాణం చేయడం ఆనవాయితీగా వస్తుందని గత ఎనిమిది సంవత్సరాలుగా ఇక్కడ సీతారాముల కళ్యాణం చేయడం ఒంటిమిట్ట తరహాలోనే నిర్వహించడం ప్రత్యేకతని కార్యనిర్వాహకులు చంద్రశేఖర్- పార్వతి మనోహర్- రాధా హరి- శోభ మోహన్ -హేమలత దంపతులు ఉబయదారులుగా వ్యవహరించారు

# రిలే నిరాహార దీక్షలు అన్నమయ్య జిల్లాలో విజయవంతం




మదనపల్లె, ఏప్రిల్ 01,మనం న్యూస్:అన్నమయ్య జిల్లా మదనపల్లి నందు సుమారు 300 మంది ఉపాధ్యాయులతో రిలే నిరాహార దీక్షలు ఉదయం 10 గంటలకు ప్రారంభమైంది.ఈ నిరాహార దీక్ష ముఖ్య ఉద్దేశ్యం రణభేరి 3.0 ప్రకారం ప్రభుత్వం వెంటనే సీపీఎస్ రద్దు చేయాలని,పిఆర్సి కమిషన్ ని ఏర్పాటు చేయాలని, 29% ఐ ఆర్ ను ప్రకటించాలని, పెండింగ్ డీఎలు వెంటనే విడుదల చేయాలని సిపిఎస్ రద్దు చేయాలని, రిటైర్డ్ ఉపాధ్యాయులు,ఉద్యోగులకి గ్రాట్యుటీ బకాయిల్ని మంజూరు చేయాలని,మరి కొత్త ప్రభుత్వంను రెండు సంవత్సరాలు వరకు ఉపాధ్యాయ ఉద్యోగులు కూడా ఆదరించారు ప్రభుత్వానికి కావలసినంత సమయాన్ని ఇవ్వడం జరిగింది . ఇప్పటికైనా గత దీపావళికి ముఖ్య మం త్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తానని తెలియజేసిన తర్వాత వారు ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు పట్ల సానుకూలంగా ఉండాలని చెప్పి వెంటనే ఈ యొక్క పిఆర్సిని ప్రకటించి ఐ ఆర్ 29% ఇవ్వాలని, బకాయిల్ని విడుదల చేయాలని చెప్పి ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మదనపల్లి అన్నమయ్య జిల్లా తరపున కోరడమైనది.కార్యక్రమానికి మదనపల్లి శాసన సభ్యులు శ్రీ షాజహాన్ బాషా నాలుగు గంటల సమయంలో హాజరై రిలే నిరాహార దీక్ష కూర్చున్న ఉపాధ్యాయులకు నిమ్మర సం అందజేసి ఈ యొక్క నిరసన దీక్షని నిరాహార దీక్షని విరమింప చేశారు.వారు ఉపాధ్యాయులు ఉద్దేశించి మాట్లా డుతూ ఉపాధ్యాయులు ఉద్యోగులు పెన్షనర్ల సమస్యల్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జీవీ రమణ, జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి హేమలత, సహాధ్యక్షులు ఎన్ రవి ప్రకాష్, శ్రీలత, ఆర్థిక కార్యదర్శి భాస్కర్ రెడ్డి, జిల్లా కార్యదర్శిలు పురం వెంకటరమణ ఆదినారాయణ విజయ్ కుమార్ ఆనంద రెడ్డి అక్రమ భాష దావుద్దీన్ శివారెడ్డి, ఆడిట్ కమిటీ కన్వీనర్ సుధాకర్ నాయుడు, మోడల్ స్కూల్ కన్వీనర్ చంద్రశేఖర్ సాదిక్ భాషా, యుటిఎఫ్ నాయకులు రెహమాన్ ఎగువింటి సుధాకర్, పయని శ్రీనివాసులు అంజాద్ భాష నాగభూషణం నాయుడు నీలేష్ యూసఫ్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అన్నమయ్య జిల్లా JAC చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి మరియు మదనపల్లి JAC చైర్మన్ రెడ్డి శేఖర్, మహ్మద్ ఖాన్ లు మద్దతుగా పాల్గొన్నారు.పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గిన్నారు

# నకిలీ విలేఖరులకు చెక్..



- క్యూఆర్ కోడ్ "ప్రెస్" స్టిక్కర్లను ఆవిష్కరించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి .

మదనపల్లి, ఏప్రిల్ 01:మనం న్యూస్: నకిలీ విలేఖరుల అడ్డుకట్టకు జిల్లా పోలీస్ యంత్రాంగం సరికొత్త వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. జిల్లాలోని నిజమైన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల అభ్యర్థన మేరకు, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, క్యూఆర్ కోడ్ తో కూడిన ప్రత్యేక 'ప్రెస్' స్టిక్కర్లను సిద్ధం చేయించి, బుధవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. కీలక అంశాలను వెల్లడించారు.. "జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సమన్వయంతో ఈ ప్రెస్ స్టిక్కర్లను రూపొందించాం. స్టిక్కర్ పై విలేఖరి అక్రిడిటేషన్ నెంబర్ వాహన నెంబర్ స్పష్టంగా కనిపిస్తాయి. ఈ క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయగానే సదరు ప్రతినిధి పేరు, సంస్థ, హోదా, చిరునామా మరియు కలెక్టర్ జారీ చేసిన అక్రిడిటేషన్ నెంబర్ స్పష్టంగా కనిపిస్తాయి.""ఈ స్టిక్కర్ల ద్వారా నిజమైన విలేఖరులెవరో, నకిలీలెవరో పోలీసులకు మరియు ప్రజలకు సులభంగా అర్థమవుతుంది."మొదటి విడత అక్రిడిటేషన్లు ఉన్న వారికి స్టిక్కర్లు నేడు పంపిణీ చేశాం. రెండో విడతలో అక్రిడిటేషన్లు పొందనున్న మిగిలిన వారికి కూడా అందజేస్తామని స్పష్టం చేశారు."పోలీసులకు అనుమానం వస్తే స్టిక్కర్ స్కాన్ చేసి వివరాలు సరిచూసుకుంటారు. ఎవరైనా నకిలీ క్యూఆర్ కోడ్ ఉపయోగిస్తున్నట్లు తేలితే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.""పోలీస్ శాఖ అనుమతి లేకుండా ఇటువంటి స్టిక్కర్లను ఎవరైనా సొంతంగా ముద్రించినా లేదా విక్రయించినా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం."తమ సమస్యను గుర్తించి, త్వరితగతిన స్పందించి ఈ వినూత్న వ్యవస్థను తీసుకువచ్చినందుకు జిల్లా ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఎస్పీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నిర్ణయం వల్ల వృత్తిపరమైన విలువలు పెరుగుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) యం. వెంకటాద్రి ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రెవెన్యూ లీలలు.. బలైపోతున్న రైతులు




మదనపల్లె, ఏప్రిల్ 01,మనం న్యూస్: అన్నమయ్య జిల్లాలోని కొందరి రెవెన్యూ అధికారుల లీలలకు సామాన్య అమాయక రైతులు బలైపోతున్నారు. ఒకరి భూమిని మరొకరి పేరుతో వన్ బి పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేసి, కొట్టుకు చచ్చేలా చేస్తున్నారు. అంతటితో ఆగిపోలేదు. ఒక్కసారి వన్ బి పాస్ పుస్తకాలు మంజూరు చేస్తే వాటిని తిరిగి తాను హక్కుదారుడిగా పొందాలంటే కోర్టుల చుట్టూ ఏళ్ల తరబడి తిరగాల్సి వస్తోంది. కాస్తో కోస్తో అధికారుల సపోర్టు, రాజకీయ నాయకుల అండదండలు ఉంటే వారికి వ్యయ ప్రయాసల అనంతరం తిరిగి వారి భూమి వారికి దక్కుతుంది. దీనంతటికీ మూల కారణం వీఆర్వో లతో పాటు సర్వేయర్లు ప్రథమ భూమిక పోషిస్తున్నారు. రెవెన్యూ లీలలకు సామాన్య రైతులు బలైపోతున్నారు, అనడానికి నిలువెత్తు నిదర్శనం బి.కొత్తకోట రెవిన్యూ అధికారుల లీలలతో బలైపోతున్న రైతుల దీనగాథ ఇది. బుధవారం అక్కడి రైతులందరూ మదనపల్లె ప్రెస్ క్లబ్ కు వచ్చి తమ గోడును విన్నవించారు. భూ రీ సర్వే పేరుతో రెవిన్యూ అధికారులు సంభంధం లేని రైతులకు, అసలు 1బీ, పాస్ పుస్తకాలు ఇచ్చి, గొడవలు మాకు మాకే పెడుతున్నారని ఆరోపించారు. అంతే కాదు సమాచారం ఇవ్వకుండానే తాము లేనప్పుడు తమ భూములను రీ సర్వే చేసి, లేనివారికి హక్కులు కల్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి తప్పిదాలు పునరావృతం కాకుండా ఉండాలంటే జిల్లా కలెక్టర్ స్పందించి తప్పిదాలు చేసిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు

## పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం...

- గుడిపల్లి మండల వ్యాప్తంగా లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఏఎంసి చైర్మన్ జి.ఎం. రాజు...



గుడిపల్లి ఏప్రిల్ 01 మనం న్యూస్: పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఏఎంసి చైర్మన్ జి.ఎం. రాజు అన్నారు. ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతీ నెలా ఒకటో తేదీన పింఛన్లను అందించడం, ఒకటో తేదీన సెలవు అయితే అంతకు ముందు రోజే పింఛన్లను అందించడం జరుగుతుందన్నారు. గుడిపల్లి మండలం గుండ్లసాగరం,శెట్టిపల్లి గ్రామంలో బుధవారం ఆయన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎక్కడ ఏ విధమైన లోటు లేకుండా పింఛన్లను అందిస్తున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.3వేల పింఛను రూ.4వేలకు దివ్యాంగుల పింఛను రూ.6000, మిగిలినవారికి సైతం రూ.10వేలు, రూ.15వేల వరకూ కూటమి ప్రభుత్వం పెన్షన్లను పెంచిందన్నారు. పింఛన్లు వెంటనే అందించడం జరుగుతుందన్నారు. ఎన్నికల ముందు వాలంటీర్లు లేకుండా పింఛన్లను లబ్ధిదారులకు అందించడం అసాధ్యం అంటూ దుష్ప్రచారం చేశారని,అయితే వాలంటీర్లవ్యవస్థతో సంబంధం లేకుండా ఒకటవ తేదీ మధ్యాహ్నంలోపే లబ్ధిదారులందరికీ పింఛన్లను విజయవంతంగా అందజేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఏటా 33 వేల కోట్ల రూపాయలను పింఛన్ల కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. మండలాల్లో ప్రతి గ్రామాలకు వెళ్లి. పింఛన్ల పంపిణీలో పాల్గొనడం అంటే పేదల సేవలో పాల్గొనడమే అని పేర్కొన్నారు. 60 ఏళ్లు పైబడిన వారికి వృద్ధాప్య పింఛన్లను త్వరలోనే అందిస్తారని తెలిపారు. ప్రజల్ని కలుసుకొని పింఛన్లను అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పింఛన్ల పంపిణీలో పాల్గొన్నందుకు వారందరినీ అభినందిస్తున్నానన్నారు. ప్రభుత్వ అధికారులను, ఉద్యోగులను పేదల కోసం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు అభినందిస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ పై అవగాహన సదస్సు



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 1, మనం న్యూస్:రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేనేత కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రవ్యాప్తంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం ఏప్రిల్ 1, 2026 నుండి అమలులోకి వచ్చింది.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని భాస్కర్ పేటలో చేనేత కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి ఎడిఈ శైలజ మరియు సిడిఈ పి.హరినాథ్ బాబు పాల్గొని పథకం వివరాలను కార్మికులకు వివరించారు.ప్రతి చేనేత కార్మికుడు ఈ పథకం ప్రయోజనం పొందేలా అవసరమైన సూచనలు, సలహాలు అందించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం ద్వారా చేనేత కార్మికులకు ఆర్థికంగా ఉపశమనం లభిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, అలాగే శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి భాస్కర్ పేట యూనిట్ ఇన్ చార్జ్ చల్లా గోవిందయ్య,చల్లా సునితమ్మ, కన్నా వెంకటేశ్వర్లు చేనేత కార్మికుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాస్కర్ పేట చేనేత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మెదటి తేదీ వచ్చిందంటే ఆంధ్రప్రదేశ్ లో అది పేదల పండుగ


- మండల రైతు విభాగ అధ్యక్షుడు మునస్వామి శెట్టి ప్రజలకి తెలియజేశారు



డిపల్లి ఏప్రిల్ 01 మనం న్యూస్: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం కుప్పం నియోజకవర్గ రాయలసీమ పట్టభద్రులు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సూచనలతో ముఖ్యమంత్రి మాన్య శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న "పేదల సేవలో... ఎన్టీఆర్ భరోసా" పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నేటి ఉదయం గుడిపల్లి మండలం సోడిగానపల్లి గ్రామంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి మండల రైతు విభాగ అధ్యక్షులు మునుస్వామి శెట్టి పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు, అనంతరం అవ్వ తాతలతో మాట్లాడుతూ దేశంలో అత్యధిక ఇచ్చే రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని, ఇస్తున్న ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వమని కొనియాడారు, ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు , సచివాలయ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కిషన్ మోర్చా సభ్యులుగా అమ్మపాలెం రమణారెడ్డి

- రాష్ట్ర కిషన్ మోర్చా నూతన సభ్యులను ఘనంగా సత్కరించిన కోలా ఆనంద్
- పార్టీకి కష్టపడిన కార్యకర్తలకే పదవులు...కోలా ఆనంద్



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 01,మనం న్యూస్:భారతీయ జనతా పార్టీ కిషన్ మోర్చా రాష్ట్ర సభ్యులుగా అమ్మపాలెం రమణారెడ్డిని రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ సూచనలుతో రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ నియమించడం జరిగినది. నూతన సభ్యులు అమ్మపాలెం రమణారెడ్డిని శ్రీకాళహస్తీశ్వరా స్వామీవారి దేవస్థానం శేషావస్త్రం, పూలమాలతో కోలా ఆనంద్ సత్కరించి,అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలుపుతూ... శ్రీకాళహస్తిలో పార్టీ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషిచేయాలని రమణారెడ్డికి సూచనలు చేశారు. ఈ పదవి రావడానికి కృషిచేసిన రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ కి, రాష్ట్ర కిషన్ మోర్చా అధ్యక్షులు మునస్వామీకి, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ కోలా ఆనంద్ కి, జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ కి హృదయ పూర్వక కృతజ్ఞతలను నూతన సభ్యులు అమ్మపాలెం రమణారెడ్డి తెలియజేస్తూ.. గతంలో కూడా జిల్లా అధికార ప్రతినిధిగా పనిచేశానని, ఇప్పుడు కూడా పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని రమణారెడ్డి హామీ ఇచ్చారు.ఈ సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీడి బాలాజీ, కిషన్ మోర్చా అధ్యక్షులు కునాటి నాగరాజు, జిల్లా అధికార ప్రతినిధి కొండేటి గోపాల్, కుప్ప ప్రసాద్, మండల అధ్యక్షులు బాగీతి వెంకటేష్, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు కుర్రకాల్వ వేణు గోపాల్, అర్బన్ మండలం ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఫ్లెక్సీ కృష్ణారెడ్డి, ఇరబోయిన లోకేష్ యాదవ్, దళిత మోర్చా అధ్యక్షుడు గదిపాకుల యతీష్, బీజేపీ నేతలు మద్దు వాసు యాదవ్, పుణ్యం డిల్లీ కుమార్ రెడ్డి, ఆముదాల మునిరాజా, ఈమ్మిడిశెట్టి మోహన్, హుకీం సింగ్, రాజా రాయల్, పిలుసు బాల, శ్రీకర్ నాయుడు, పోలి రెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వినాయక స్వామి నీ దర్శించుకున్న తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు తెలంగాణ సీఎంవో కార్యదర్శి శ్రీనివాస్ రాజు



పూతలపట్టు కానిపాకం ఏప్రిల్ 1 మనం న్యూస్ శ్రీ స్వయంభు వరసిద్ధి కాణిపాక వినాయక స్వామిని బుధవారం ప్రభుత్వ సలహాదారుడు తెలంగాణ సీఎంఓ కార్యదర్శి శ్రీనివాసరాజు స్వామివారిని దర్శించుకున్నారుగఐఏఎస్ స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ దేవస్థానం చైర్మన్ మణి నాయుడు ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ తదితరులు ఉన్నారు.



## తుంగా కాంతమ్మకు ఘన నివాళులు

రామచంద్రపురం: మండలంలోని గణేష్ పురం పంచాయతీ కందులవారి పల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు టి.భాస్కర్ నాయుడు తల్లి తుంగా కాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం టిడిపి నాయకుడు టి భాస్కర్ నాయుడు స్వగృహంలో నిర్వహించిన తుంగా కాంతమ్మ కర్మక్రియలకు ఎమ్మెల్యే పులివర్తి నాని హాజరయ్యారు. తుంగా కాంతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భాస్కర్ నాయుడు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పులివర్తి నాని పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరి లీలా మోహన్ నాయుడు, ఎం తిరుమలరెడ్డి, సి జనార్దన్ చౌదరి, మాజీ సర్పంచ్ ఈ మురళి నాయుడు,జయచంద్ర నాయుడు, వసంత కుమార్, భాస్కర్ నాయుడు, రామ్మూర్తి నాయుడు, బాబు నాయుడులు పాల్గొన్నారు

## నేతన్నలకు ఉచిత విద్యుత్తు అవగాహన సదస్సు.



మదనపల్లె, ఏప్రిల్ 01,మనం న్యూస్: అన్నమయ్య జిల్లా మదనపల్లి కోళ్ల బైలు పంచాయతీ ఒకటో సచివాలయంలో ఈరోజు చేనేత జౌళి శాఖ వారు ఉచిత విద్యుత్ సదస్సు అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జనసేన పార్టీ రాష్ట్ర చేనేత ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర మరియు చేనేత సంఘాల నాయకులు చేనేత కార్మికులు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.ఏప్రిల్ 01-2026 నుండి హ్యాండ్లూమ్ నేతన్నలకు 200 యూనిట్లు అండ్ పవర్ లో నేతలకు 500 యూనిట్లు ఉచితంగా కరెంట్ ఇవ్వాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించుకుంది కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం నేతన్నలకు కొంత ఆర్థికంగా సహాయపడుతుంది అని అడపా సురేంద్ర చెప్పారు

## కూతురి పెళ్లి కార్డులో సీఎం, మంత్రి, ఎమ్మెల్యే ఫోటోలు వేయించి పెళ్లికి రావాలని సీఎంను ఆహ్వానించిన టిడిపి నేత



మదనపల్లె, ఏప్రిల్ 01,మనం న్యూస్: కూతురు పెళ్లి కార్డులో సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే షాజహాన్ భాష ఇతర టీడీపీ నేతల ఫోటోలు వేయించి, తన కూతురి పెళ్లికి రావాలని, మదనపల్లె మండలానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు జివి నాయుడు ఆహ్వానం పలికాడు.. అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలం, పొన్నేటి పాళ్యం పంచాయతి, పనసమాకులపల్లికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు జివినాయుడు కూతురు పెళ్లి ఏప్రిల్ 8, 9 తేదీలలో మదనపల్లిలో జరగనుండడంతో సీఎంను పెళ్లికి రావాలని వినూత్న రీతిలో ఆహ్వానించాడు

## అపోలోలో మూవీ క్లబ్ ఘన ప్రారంభం

- విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపే లక్ష్యం: వీసీ డా. వినోద్ భట్




చిత్తూరు, ఏప్రిల్ 1,మనం న్యూస్: విద్యార్థుల్లో సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచన, సినిమాపై లోతైన అవగాహన పెంపొందించేందుకు ది అపోలో యూనివర్సిటీలో మూవీ క్లబ్ ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.వైస్ చాన్స్ లర్ డా. హెచ్. వినోద్ భట్, ముఖ్య అతిథి గాంధియన్ సెంటర్ ఫర్ ఫిలాసఫికల్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ మాజీ డైరెక్టర్, మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ వరదేశ హిరేగంగే సమక్షంలో మూవీ క్లబ్ ప్రారంభోత్సవం జరిగింది. అనంతరం క్లబ్ అధికారిక లోగోను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వీసీ డా. వినోద్ భట్ మాట్లాడుతూ, సినిమా కేవలం వినోదానికి పరిమితం కాకుండా విద్యార్థుల్లో ఆలోచనాశక్తి, సృజనాత్మకతను పెంపొందించే శక్తివంతమైన మాధ్యమమని తెలిపారు. సినిమా సమాజాన్ని ప్రతిబింబిస్తుందని, సమాజం కూడా సినిమాను ప్రభావితం చేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు సినిమాల ద్వారా ప్రభావితమవుతారని, అందుకే వాటిని లోతుగా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మూవీ క్లబ్ వినోదానికి మాత్రమే కాకుండా ఆలోచనాత్మక అభివృద్ధికి వేదికగా నిలుస్తుందని చెప్పారు.ముఖ్య అతిథి ప్రొఫెసర్ వరదేశ్ హిరేగంగే మాట్లాడుతూ, సినిమా సమాజానికి అద్దమని, విద్యార్థులు సినిమాలను విశ్లేషణాత్మక దృక్పథంతో చూడాలని సూచించారు. ఇది వారి ఆలోచనా పరిధిని విస్తరించడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా. ఎం. పోతరాజు, అడిషనల్ రిజిస్ట్రార్ ఎస్. అనిల్ కుమార్, ఎఐఎంఎస్ఆర్ డీన్ ప్రొఫెసర్ ఆల్ఫ్రెడ్ జే ఆగస్టిన్, అసోసియేట్ డీన్ డా. రమ్య రామకృష్ణన్, నర్సింగ్ కాలేజీ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జింటో మాథ్యూ, స్టూడెంట్ అఫేర్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ మురళీకృష్ణ ఎస్, మూవీ క్లబ్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డి. అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనగా అంగన్వాడి భవాని ప్రారంభించిన సిడిపిఓ

బంగారుపాలెం ఏప్రిల్ 1 మనం న్యూస్ బంగారుపాలెం మండలంలోని నూతనగా నిర్మించిన అంగనవాడి భవనాన్ని బుధవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో సిడిపిఓ. వారి సిబ్బంది సూపర్వైజర్లు అంగనవాడి కార్యకర్తలు పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ మండలంలోని అంగన్వాడి భవనం లేకపోవడం 2024.. 20 25కు సంవత్సరానికి ప్రభుత్వం నూతనంగా భవనాన్ని నూతన భవనాన్ని కట్టించారని అన్నారు. అంగన్వాడి కార్యకర్తలు సమావేశాలు తెలుసుకోవడానికి. అంగన్వాడి భవనం లేకపోవడంతో ఇబ్బంది పడేవారిని అన్నారు. అనంతరం ఇద్దరు అంగన్వాడి కార్యకర్తలు తగవారిపల్లి టు. మరో అంగన్వాడి కార్యకర్త పదవీ విరమణ చేసిన సందర్భంగా వారికి సన్మాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం నూతన భవనాన్ని పూజలు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు రంగవల్లి కార్యకర్తలు పాల్గొన్నారు

## లెప్రసీ రోగులకు మెరుగైన వైద్య సేవలు

- ఆధునీకరించిన లెప్రసీ వార్డు ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే



చిత్తూరు,ఏప్రిల్,1,మనం న్యూస్ : లెప్రసీ రోగులకు మేరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ద్వారా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. చిత్తూరు ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో ఆధునీకరించిన లెప్రసీ వార్డును బుధవారం ఎమ్మెల్యే, కలెక్టర్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ఆధునీకరించిన వార్డును పరిశీలించారు. రోగులకు అందుబాటులో వచ్చిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. లెప్రసీ రోగులకు మెరుగైన చికిత్స అందించడం ద్వారా వారిని పూర్తిస్థాయిలో సాధారణ వ్యక్తులుగా మార్చాలన్నారు. ఫిజియోథెరపీ యంత్రాలు అమర్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా పలువురు లెప్రసీ రోగులకు ప్రత్యేక పాదరక్షకులు, దుస్తులు అందించారు. అనంతరం ఎమ్మెల్యే, కలెక్టర్ ఆసుపత్రిలో పలు విభాగాలను పరిశీలించి వైద్య శాఖ అధికారులకు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో చుడా చైర్పర్సన్ కఠారి హేమలత, మాజీ మేయర్ ఎస్ అముద, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు సురేష్, అరుణ, రమేష్, డీసీహెచ్ఎస్ పద్మాంజలి, ఎం.ఎస్ ఉషశ్రీ, ఆర్ఎంఓ సంధ్య, టిహెచ్ లెప్రసి వార్డు మెడికల్ అధికారి జానకిరావు, జిల్లా లెప్రసి ఎయిడ్స్ అండ్ క్షయ నివారణ అధికారి డా.జి వెంకటప్రసాద్, అపోలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలకు కార్యకర్తలే కొండంత బలం

- జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి
- రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు



మదనపల్లి ఏప్రిల్ 01,మనం న్యూస్: ప్రతి రాజకీయ పార్టీకి కార్యకర్తలే కొండంత బలమని జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ రామదాసు చౌదరి, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు లు అన్నారు. మదనపల్లి పట్టణంలోని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు స్వగృహం నందు తెలుగు యువత నాయకులు ప్రభు గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు..ఈ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా రాయలసీమ జనసేన కో కన్వీనర్ రాందాస్ చౌదరి,టీడీపీ నాయకులు శేష లు హాజరయ్యారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్ట కాలంలో పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామని వారు భరోసా కల్పించారు..కార్యకర్తలు లేనిది పార్టీ నే లేదు..వారే కీలకం. అటువంటి వారికి పార్టీ కూడా అండగా నిలవాలన్నారు.. అప్పుడే ఏ పార్టీ అయినా బలంగా ఉంటుందన్నారు. కార్యకర్తలకు కూడా మరింత ఉత్సాహంగా పనిచేస్తారు. అటువంటి కార్యకర్త అయిన ప్రభు గౌడ జన్మదిన వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ వేడుకల్లో టీడీపీ నాయకులు మహబూబ్ ఖాన్,బండి అమర, వెంకట శివ,రఘు రాయల్,బిజెపి శ్రీనివాస్ మోదీ,శ్రీకాంత్,రమేష్,జెసి రెడ్డప్ప,రెడ్డి శేఖర్,రెడ్డి కుమార్, లక్ష్మీనారాయణ, కొత్తపేట శ్యామ్,జనసేన నాగేంద్ర, కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన జిల్లా రిజిస్టర్ కార్యాలయాన్ని ప్రారంబించిన డిఐజి పి.రామలక్ష్మి పట్నాయక్

- ఘన స్వాగతం పలికిన మదనపల్లి సబ్ రిజిస్టర్ యం. గురుస్వామి



మదనపల్లి ఏప్రిల్ 01,మనం న్యూస్: అన్నమయ్య జిల్లా మదనపల్లి కేంద్రం నందు నూతన జిల్లా రిజిస్టర్ కార్యాలయాన్ని డిఐజి పి. రామలక్ష్మి పట్నాయక్ ప్రారంభించారు.ఆమె కు మదనపల్లి సబ్ రిజిస్టర్ యం. గురుస్వామి పుష్ప గుచ్ఛం అందచేసి ఘన స్వాగతం పలికారు..ఈ ప్రారంభోత్సవానికి అన్నమయ్య జిల్లా రిజిస్టర్ పి ఉమా మహేశ్వరీ, చిత్తూరు జిల్లా రిజిస్టర్ ఏవిఆర్ మూర్తి,కడప జిల్లా రిజిస్టర్ పి వి యస్ బాబు, హాజరయ్యారు.ఈ సందర్భంగా డిఐజి పి.రామలక్ష్మి పట్నాయక్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అన్నమయ్య జిల్లాలోని సబ్ రిజిస్టర్లకు సూచించారు. బాధ్యతగా పనిచేసి ప్రజల ద్వారా మన్ననలు పొందాలన్నారు.ఈ కార్యక్రమం లో అన్నమయ్య జిల్లాల్లోని సబ్ రిజిస్టర్లు,సిబ్బంది, స్టాంప్ వెండర్స్, దస్తావేజు లేఖర్లు, ప్రజలు పాల్గొన్నారు...

## నిర్లక్ష్యంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



శాంతిపురం మండలం ఏప్రిల్ 1 మనం న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ లో కొందరు అధికారులు నిర్లక్ష్యంగా పెన్షన్ పంపిణీ చేపడుతున్నారు. ప్రతి నెల ఒకటో తారీకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులు పెద్దకే వెళ్లి మర్యాద పూర్వకంగా వారి పెన్షన్ డబ్బులను అందిస్తున్నారు.కానీ విలేజ్ సర్వేయర్ ఉదయ్ కనీసం వాహనం పై నుండి కిందకు కూడా దిగకుండా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేస్తున్నారు. ఒక్కొక్కరికి కేవలం కొన్ని పింఛన్లనే లబ్ధిదారులకు అందించే విధంగా ఏర్పాటు చేశారు. వాటిని కూడా సక్రమంగా పెన్షన్ దారులకు అందించడం లేదు.కొంత మంది లబ్ధిదారులు వారి పెన్షన్ తీసుకోవడానికి రాళ్ళబూదుగూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద చాలా సమయం వేచి చూడాల్సి వచ్చింది. అనంతరం పంచాయతీ అభివృద్ధి అధికారి విలేజ్ సర్వేయర్ ఉదయ్ ఫోన్ ద్వారా విషయం తెలియజేసి అతనిని సచివాలయం వద్దకు పిలిపించి వేచి ఉన్న లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల సేవలో అందించడంలో అశ్రద్ధగా వ్యవహరించకూడదని పదే పదే చెప్తున్న కొంతమంది అధికారుల తీరు మాత్రం మారటం లేదు.ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. అధికారులు నాయకులతో కలిసి లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా పెన్షన్ పంపిణీ చేస్తుంటే కొందరు తీరు మాత్రం ఇలానే ఉంది. సంబంధిత అధికారులు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలి.



## ఉషోదయ వేళకే పింఛన్లు అందజేత

సోమల ఏప్రిల్01 మనం న్యూస్ :సోమల మండలంలో ఉషోదయ వేళకే పింఛన్ల పంపిణీ ఎంపీడీవో ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ గ్రామాలకు నియమించబడిన అధికారులచే స్థానిక నాయకులతో కలిసి ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షన్లను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో తో పాటు ఈవోపిఆర్డి లక్ష్మి దేవమ్మ పర్యవేక్షించారు. కందూరు నందు తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు పంపిణీ ప్రారంభించారు. సోమల నందు సింగిల్ విండో అధ్యక్షుడు శివశంకర్ తెలుగు యువత అధ్యక్షుడు మహేంద్ర బాబులు అందజేశారు. ఇరికిపెంటలో మార్కెట్ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసులు నాయుడు కోటీశ్వరరావు పింఛన్ల పంపిణీ చేశారు. పెద్ద ఉప్పరపల్లెలో ఉమాపతి నాయుడు శేఖర్ నాయుడు బాలాజీ నాయుడు స్థానిక అధికారులతో కలిసి పింఛన్ల పంపిణీ చేశారు.

## త్వరలో అన్నా క్యాంటీన్ ప్రారంభం.



పీలేరు ఏప్రిల్ 1మనం న్యూస్: తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలలో ఒకటైన అన్నా క్యాంటీన్ పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణంలో ప్రారంభానికి శరవేగంగా పనులు పూర్తి చేసుకుంటున్న అన్న క్యాంటీన్ పూర్తయితే పేదవాడు అక్షయ పాత్ర ఐదు రూపాయలకు భోజనం. ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం సాయంత్రం భోజనం పేదవాడి కడుపు నింపడానికి త్వరలో ప్రారంభోత్సవానికి శరవేగంగా నిర్మాణంపూర్తి చేసుకుంటుందని పీలేరు నియోజక వర్గం టిడిపి బిసి సెల్ నాయకులు వసంతాల రాజా, ప్రకాష్ ఏఈ బుధవారం మనం న్యూస్ కు తెలిపారు.

## రాజకీయాలకు అతీతంగా పంచాయతీల అభివృద్ధి-చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి




తిరుపతి ఏప్రిల్ 1మనం న్యూస్: గత ప్రభుత్వంలో రాజకీయాలకు అతీతంగా పంచాయతీల అభివృద్ధి చేయడం జరిగిందని, పార్టీలకు అతీతంగా ప్రజల మేలు కోరి ఎన్నో సంక్షేమ పథకాలను అందించడం జరిగిందని రాష్ట్ర వైఎస్ ఆర్ సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అన్నారు. తిరుపతి రూరల్ మండల వైఎస్ ఆర్సీపీ ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సప్తగిరి కాలనీ గ్రామ పంచాయతీ పాలక మండలి సభ్యుల వీడ్కోలు సభను నిర్వహించారు. ఆ కార్యక్రమానికి ముఖ్యతిథులుగా హాజరైన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ అప్పటి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిల సహకారంతో కోట్ల రూపాయల అభివృద్ధి జరిగిందన్నారు. గ్రామ అభివృద్ధిలో ఎంపీపీ, ఎంపీటీసీల సహకారం మరువలేనిదని, కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పంచాయతీల అభివృద్ధి గాలికి వదిలేశారన్నారు. చివరగా పంచాయతీ సర్పంచ్ కేవీ నాగభూషణ మ్మతో పాటు వార్డు సభ్యులు దీపశ్రీ, మంజుల, కవిత, మహేశ్వర్ రెడ్డి, పృధ్వీ, శాంతమ్మ, సుధ, మురుగ, వెంకట సుబ్బమ్మలను గ్రామస్తుల సమక్షంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ ఆర్సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షులు విడుదల మాదవ రెడ్డి, మండల వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునీశ్వర రెడ్డి, వైఎస్ ఆర్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి భానుకుమార్ రెడ్డి. వైఎస్ ఆర్ సీపీ స్థానిక నేతలు నారాయణ రెడ్డి, శివశంకర్ రాజు, బత్తల గోపి, రమేష్, మహమ్మద్ ఖాసీమ్ లు వున్నారు.

## బాబు సంక్షేమం... అవ్వాతాతలను మురిపించచన్...!

- ఇంటింటా పంపిణీలో కదం తొక్కిన పార్టీ శ్రేణులు





చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 1 మనం న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లతో లబ్ధిదారులైన అవ్వాతాత మోములో చిరున వ్వులతో తొణికిసలాడాయి. ఏప్రిల్ 1వ తేదీ బుధవారం ఉదయాన్నే టిడిపి శ్రేణులు పింఛన్లను యుద్ధ ప్రాతిపదికన పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి మాట్లాడుతూ ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లను ప్రతి నెల ఒకటవ తారీఖున లబ్ధిదారులకు చేరడంతో లబ్ధిదారులకు ప్రభుత్వం పై పూర్తి విశ్వాసం కలిగిందన్నారు మంచి ప్రభుత్వం గా ప్రజాదరణ పొందడం కార్యకర్తలుగా కూటమి శ్రేణులకు గర్వకారణంగా ఉందన్నారు.క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే శివ కుమార్ మాట్లాడుతూ పింఛన్లను పంపిణీ చేయడం కార్యకర్తలకు ప్రభుత్వం కల్పించిన సామాజిక భాద్యత అని, ప్రజలకు సేవ చేయడం గొప్ప భాగ్యంగా తలచారు. సింగిల్ విండో చైర్మన్ ముత్తం ప్రభాకర్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేయడం కూటమి ప్రభుత్వం యొక్క గొప్పతనం అన్నారు. అవ్వా తాతల మోములో కనిపి స్తున్నచిరునవ్వు ల ఆనంద సంతోషాలే కూటమి ప్రభుత్వంపై గొప్ప ఆశీర్వాదాలుగా మారాయన్నారు.టిడిపి పార్టీ ఉపాధ్యక్షుడు మునస్వామి నాయుడు మాట్లాడుతూ పింఛన్ లను భారీగా పెంచడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యం అన్నారు. అది ప్రజల పట్ల తనకున్న చిత్తశుద్ధి అని అన్నారు. అనంతరం కూటమి శ్రేణులు పంచాయతీల వారిగా పింఛన్ లను పంపిణీ చేశారు.


### కార్పోర్టులు, పార్కింగ్ లాట్ల సౌరశక్తిని
# ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి..?

- జాతీయ పునరుత్పాదక ఎనర్జీ సామర్థ్యానికి ఆశించిన సహకారం అందించారా..?
- లోక్ సభలో భారత ప్రభుత్వాన్ని వివరాలడిగిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు
- స్పందించిన కేంద్ర నూతన, పునరుత్పాదక ఎనర్జీ శాఖ
- కార్ పోర్ట్ లకు ప్రత్యేక ప్రోత్సాహకాలు లేవు
- పీఎం సూర్య ఘర్ ద్వారానే అవకాశం
- స్పష్టం చేసిన ఎన్డీఏ సర్కార్..
- లిఖితపూర్వక సమాధానమిచ్చిన యూనియన్ మినిస్టర్ శ్రీపాద యస్సో నాయక్
- ధన్యవాదాలు తెలిపిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు

చిత్తూరు ఏప్రిల్ ఒకటి మనం న్యూస్కార్పోర్టులు, పార్కింగ్ లాట్ల సౌరశక్తిని ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న విధానపరమైన చర్యలేమిటనీ ప్రశ్నించారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.జాతీయ పునరుత్పాదక ఎనర్జీ సామర్థ్యానికి ఆశించిన సహకారం అందించారా..? అంటూ లోక్ సభలో గళమెత్తారు.సౌర ఇన్ఫ్రాస్ట్రక్చర్ సామర్థ్యాన్ని అంచనా వేయడానికి, ఆంధ్రప్రదేశ్లో ప్రైవేట్ సంస్థలతో కలిసి ఏవైనా పైలెట్ ప్రాజెక్టులు చేపట్టారని ఆయన భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.పార్లమెంటు సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., దేశవ్యాప్తంగా పార్కింగ్ స్థలాలు, కార్పోర్ట్లను సోలార్ పద్ధతిలో అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలకు సంబంధించిన వివరాలను బుధవారం లోక్ సభలో కోరారు. స్పందించిన కేంద్ర నూతన, పునరుత్పాదక ఎనర్జీ శాఖ..,కార్పోర్ట్లకు ప్రత్యేక ప్రోత్సాహకాలను లేవనీ.., పీఎం సూర్య ఘర్ ద్వారానే అవకాశముందనిస్పష్టం చేసింది ఎన్డీఏ సర్కార్.., అంతేకాకుండా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు అడిగిన ప్రశ్నలకు యూనియన్ మినిస్టర్ శ్రీపాద యస్సో నాయక్ లిఖితపూర్వక సమాధానమిచ్చారు. ఇందుకు కేంద్ర మంత్రికి *ధన్యవాదాలు తెలిపారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు.*అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా పార్కింగ్ స్థలాలు, కార్పోర్ట్లను సోలార్ పద్ధతిలో అభివృద్ధి చేసేందుకు ప్రస్తుతానికి ఎటువంటి ప్రత్యేక పాలసీ లేదా ఆర్థిక ప్రోత్సాహకాలు ఇచ్చే ప్రతిపాదన ఏదీ లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిందనీ చెప్పారు.కార్పోర్ట్ల కోసం విడిగా విధానాలు లేకపోయినా, 2024 ఫిబ్రవరి నుంచి అమలులో ఉన్న 'పీఎం సూర్య ఘర్, ముఫ్త్ బిజిలీ యోజన' కింద గ్రూప్ హౌసింగ్ సొసైటీలు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లు తమ ఉమ్మడి సౌకర్యాల కోసం సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవచ్చని కేంద్ర మంత్రి అందించిన లిఖితపూర్వక సమాధానంలో వివరించినట్లు తెలిపారు. ఇందులో భాగంగానే ఈవీ ఛార్జింగ్ పాయింట్లు, సోలార్ కార్పోర్ట్ల ఏర్పాటుకు ఆర్థిక సహాయం పొందే అవకాశం ఉందని వివరించారు.దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఇప్పటికే కొన్ని కీలక సోలార్ కార్పోర్ట్ ప్రాజెక్టులు విజయవంతంగా నడుస్తున్నాయని వెల్లడించారు.చండీగఢ్: 22 ప్రాంతాల్లో దాదాపు 3,745 కిలోవాట్ల సామర్థ్యంతో సోలార్ కార్పోర్ట్లు ఏర్పాటు చేశారు.గుజరాత్: మోఢేరా సూర్య దేవాలయ పట్టణంతో పాటు, గాంధీనగర్లోని సచివాలయం వద్ద, కేవాడియాలోని స్టాట్యూ ఆఫ్ యూనిటీ వద్ద బ్యాటరీ స్టోరేజ్ (BESS) సదుపాయంతో కూడిన కార్పోర్ట్లను నెలకొల్పారు. జార్ఖండ్: జార్ఖండ్ హైకోర్టు ప్రాంగణంలో 2 మెగావాట్ల సామర్థ్యం కలిగిన భారీ సోలార్ కార్పోర్ట్ను నిర్మించారు.లడఖ్: లేహ్లోనూ అత్యాధునిక బ్యాటరీ వ్యవస్థతో కూడిన సోలార్ కార్పోర్ట్ను సీఈఎస్ఎల్ ఏర్పాటు చేసింది.భవిష్యత్తులో క్లీన్ మొబిలిటీని ప్రోత్సహించేందుకు ఈ తరహా మౌలిక సదుపాయాలు దోహదపడతాయని కేంద్ర మంత్రి శ్రీపాద యస్సో నాయక్ లిఖితపూర్వకంగా అందించిన సమాధానంలో వివరించినట్లు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు.

### విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన
# మదనపల్లె సీనియర్ టిడిపి నేత పచ్చిపాల రామకృష్ణ

- యువనేత, మంత్రి నారా లోకేష్ చేతులమీదుగా నియామక పత్రం అందుకున్న రామకృష్ణ ఆచారి
- మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే షాజహాన్ బాషా, పరిశీలకులు గురుమూర్తి గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపిన రామకృష్ణ ఆచారి
- అభినందనలు తెలిపిన కూటమి నేతలు






మదనపల్లి, ఏప్రిల్ 1,మనం న్యూస్ : గొల్లపూడి బీసీ భవన్ లో నిర్వహించిన విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ మరియు పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవం వైభవంగా జరిగింది. మదనపల్లె నియోజకవర్గానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు పచ్చిపాల రామకృష్ణ ఆచారి డైరెక్టర్ గా ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం యువనేత, మంత్రి నార లోకేష్ మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకారం అందించిన మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాష, నియోజకవర్గ పరిశీలకులు గురుమూర్తి గౌడ్, పార్టీ అదిష్టనానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ కు 15 మంది డైరెక్టర్లను ప్రభుత్వం నియమించింది.

పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన కమ్మరి పార్వతిని చైర్ పర్సన్ గా ప్రమాణ స్వీకారం చేశారు.అదేవిధంగా డైరక్టర్ గా నియమింపబడిన మదనపల్లె నియోజకవర్గానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు పచ్చిపాల రామకృష్ణ ఆచారికి ప్రత్యేకంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా రామకృష్ణ ఆచారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. విశ్వబ్రాహ్మణుల సంక్షేమ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# రాష్ట్ర కిషన్ మోర్చా సభ్యులుగా అమ్మపాలెం రమణారెడ్డి

- రాష్ట్ర కిషన్ మోర్చా నూతన సభ్యులను ఘనంగా సత్కరించిన కోలా ఆనంద్
- పార్టీకి కష్టపడిన కార్యకర్తలకే పదవులు...కోలా ఆనంద్



రేణిగుంట మనం ఏప్రిల్ 1: భారతీయ జనతా పార్టీ కిషన్ మోర్చా రాష్ట్ర సభ్యులుగా అమ్మపాలెం రమణారెడ్డిని రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ సూచనలుతో రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ నియమించడం జరిగినది. నూతన సభ్యులు అమ్మపాలెం రమణారెడ్డిని శ్రీకాళహస్తీశ్వరా స్వామీవారి దేవస్థానం శేషావస్త్రం, పూలమాలతో కోలా ఆనంద్ సత్కరించి, అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలుపుతూ... శ్రీకాళహస్తిలో పార్టీ అభివృద్ధి కోసం శక్తీవంచన లేకుండా కృషిచేయాలని రమణారెడ్డికి సూచనలు చేశారు. ఈ పదవి రావడానికి కృషిచేసిన రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ కి, రాష్ట్ర కిషన్ మోర్చా అధ్యక్షులు మునస్వామీ కి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ కి, జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ కి హృదయపూర్వక కృతజ్ఞతలను నూతన సభ్యులు అమ్మపాలెం రమణారెడ్డి తెలియజేస్తూ.. గతంలో కూడా జిల్లా అధికార ప్రతినిధిగా పనిచేశానని, ఇప్పుడు కూడా పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని రమణారెడ్డి హామీ ఇచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీడి బాలాజీ, కిషన్ మోర్చా అధ్యక్షులు కునాటి నాగరాజు, జిల్లా అధికార ప్రతినిధి కొండేటి గోపాల్, కుప్ప ప్రసాద్, మండల అధ్యక్షులు బాగీతి వెంకటేష్, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు కుర్రకాల్వ వేణు గోపాల్, అర్బన్ మండలం ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఫ్లెక్సీ కృష్ణారెడ్డి, ఇరబోయిన లోకేష్ యాదవ్, దళిత మోర్చా అధ్యక్షుడు గదిపాకుల యతీష్, బీజేపీ నేతలు మద్దు వాసు యాదవ్, పుణ్యం డిల్లీ కుమార్ రెడ్డి, ఆముదాల మునిరాజా, ఈమ్మిడిశెట్టి మోహన్, హుకీం సింగ్, రాజా రాయల్, పిలుసు బాల, శ్రీకర్ నాయుడు, పోలి రెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.*

# జర్నలిస్టులు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

- రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జర్నలిస్టులకు వైద్య శిబిరాలు
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



చిత్తూరు, ఏప్రిల్ 1,మనం న్యూస్:సమాజానికి సమాచారాన్ని చేరవేసే జర్నలిస్టులు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలెప్రసీ వార్డును పరిశీలించారు అనంతరం రేపటి రోజు ప్రభుత్వాసుపత్రి నందు జర్నలిస్టుల మెడికల్ హెల్త్ చెకప్ ఏర్పాట్లపై ఆరా తీశారు, ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఓ పద్మాంజలి దేవి, డాక్టర్ ఉషా చరణ్, అపోలో డాక్టర్లుతదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జర్నలిస్టులకు వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. నిత్యం పని ఒత్తిడితో ఉండే జర్నలిస్టులకు ఆరోగ్య పరీక్షలు అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు..జర్నలిస్టు కుటుంబాలు ఈ అవకాశాన్ని ప్రభుత్వం నిర్వహించే మెడికల్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ వేలాయుధం తదితరులు పాల్గొన్నారు మెడికల్ క్యాంప్ లో ఉదయం సమయంలో 2.4.26 తేదీ ఉదయం ఎనిమిది గంటలకు కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. జర్నలిస్టు మిత్రులు వారి కుటుంబ సభ్యులు ఉదయం సమయంలో తినకుండా వస్తే జర్నలిస్టుల కు వైద్య పరీక్షల్లో భాగంగా రక్తపోటు (బీపీ), రక్తంలో చక్కెర స్థాయి (షుగర్), ఈసీజీ, 2డీ ఎకో, సీరం క్రియాటినిన్ వంటి ముఖ్యమైన పరీక్షలను నిర్వహించడం జరుగుతుంది.పరీక్షల వివరాలు:ఏప్రిల్ నెల రెండో తేదీన ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి- మరియు అపోలో ఆధ్వర్యంలో నిర్వహించే ఆసుపత్రిలో ఈ పరీక్షలు జరుగుతాయి. ఇందులో భాగంగా బీపీ, షుగర్,ఈసీజీ, 2డీ ఎకో (గుండె సంబంధిత), కంప్లీట్ బ్లడ్ పిక్చర్ (సిబిపి) వంటి కీలక పరీక్షలు నిర్వహిస్తారు.చిత్తూరు అపోలో వారి సహకారంతో మెడికల్ మాస్టర్ హెల్త్ చెకప్ లో సాధారణ వైద్య పరీక్షలు, గుండె సంబంధిత పరీక్షలు, ఆర్థోపెడిక్, దంత వైద్యం, ఈసీజీ, 2 డి ఎకో, గైనకాలజీ, మానసిక వైద్యం ఆర్ ఎఫ్ టి, ఎల్ ఎఫ్ టి, తదితర 60 రకాల పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారుఈ శిబిరంలో కార్డియాలజీ, జనరల్ మెడిసిన్, నేత్ర వైద్యులు, ఆర్థోపెడిక్, తదితర వైద్య నిపుణులు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారని ఆయన తెలిపారు. అవసరమైన వారికి జనరల్ ఫిజిషియన్, కార్డియాలజిస్ట్, న్యూరో, ఆర్థో, గ్యాస్ట్రో నిపుణుల ద్వారా తనిఖీలు చేయిస్తారు. వైద్య పరీక్షలకు హాజరుకావాలనుకునే జర్నలిస్టులు తమ పేరు, పనిచేస్తున్న పత్రిక, అక్రిడిటేషన్ నంబరుతో పాటు, కుటుంబ సభ్యుల వివరాలు మరియు అందరి ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను ఏప్రిల్ రెండో తేదీన కౌంటర్లలో సమర్పించాలని తెలిపారు. కార్డు లేని వారికి గతంలో అక్రిడేషన్ కార్డు పొందిన వారు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వచ్చునని పై ప్రకటనలో తెలిపారు.మీడియా మిత్రులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సమాచారశాఖ డిడి,ఎన్ వేలాయుధం విజ్ఞప్తి చేశారు.



## శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి విచ్చేసిన సహకార సంఘం ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 1 (మనంన్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘం ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ బొల్లినేని రఘురాం కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి విచ్చేసి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆయనకు అధికారులు,రాష్ట్ర సహకార సంఘం సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకుని స్వామి అమ్మవార్ల ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు పప్పు చిరంజీవి రెడ్డి మరియు పేరత్తూరు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## వినాయకస్వామివారి దేవస్థానం నిత్య అన్నదానం ట్రస్ట్ కి విరాళం రూ.1,00,116 విరాళం




పూతలపట్టు కానిపాకం ఏప్రిల్ 1 మనం న్యూస్:శ్రీ స్వయంభు వరసిద్ధి కాణిపాక వినాయక స్వామికి బుధవారం నిత్య అన్నదానం ట్రస్ట్ కిసుబ్రహ్మణ్యం రెడ్డి వారి కుటుంబ సభ్యులు లక్ష 116 రూపాయలు విరాళాన్ని ఆలయ అధికారులతో అందించారు మైనగుండ్లపల్లి, తవణంపల్లి మండలం వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, తదితరులు పాల్గొన్నారు.

## వేడుకగా శ్రీసీతా రాముల కల్యాణోత్సవం

బంగారుపాలెం ఏప్రిల్ 1 మనం న్యూస్: చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజక వర్గం బంగారుపాళ్యం మండలం చీకూరుపల్లి గ్రామంలో వెలసిన శ్రీకోదండ రామాలయంలో జరుగుతున్న శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు.ముందుగా స్వామివారి కల్యాణోత్సవం పూజా సామాగ్రి మేళతాలలతో ఊరేగింపుగా తీసుకొని వచ్చారు.వేదపండితులు మంత్రోచ్చారణ మధ్య శ్రీసీతారముల కల్యాణోత్సవం వైభవంగా జరిగింది.అనంతరం వచ్చిన భక్తులకు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.స్వామివారి కళ్యాణోత్సవానికి ఉభయధారులుగా ములబాగల్ గోవిందయ్య &సుమతి,ఎం. చంద్రమ్మ &లెట్ వెంకటాద్రి కుటుంబ సభ్యులు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మోహన్ మురళి ని సన్మానించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డా.వి.ఎం థామస్



వెదురుకుప్పం. మనం న్యూస్ ఏప్రిల్ 1: వెదురుకుప్పం టిడిపి మండల అధ్యక్షులు మోహన మురళి పి 4 కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆదేశాల మేరకు సమాజం కోసం పేద ప్రజల కోసం చేసిన సేవలు మరియు అందరికీ అందించిన సహాయం కోసం, ప్రభుత్వమే మోహన మురళి ని గుర్తించి బుధవారం స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం థామస్ చేతుల మీదుగా వెదురుకుప్పం టిడిపి మండల అధ్యక్షులు మోహన్ మురళి ని సన్మానించి పి 4 ప్రసంశ పత్రం అందించి సన్మానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్, ఈ కార్యక్రమంలో ఏఎంసీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేవరాజు నాయుడు యూనిట్ కన్వీనర్ కిరణ్ యాదవ్, టిడిపి నాయకులు పోతగంటి.వెంకటేష్, చంగ్రలాయిలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల పట్ల బాధ్యతతో కూటమి ప్రభుత్వం పని చేస్తుంది

- ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా వెల్లడి



మదనపల్లి, ఏప్రిల్ 1,మనం న్యూస్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 22 నెలలు గా ప్రతినెల ఒకటో తేదీ న పెన్షన్ల పంపిణీ చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దే అని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. ఏప్రిల్ ఒకటి తేది న 7:30 గంటల నుండి లబ్ధిదారుల ఇంటికెళ్లి ఎమ్మెల్యే చేతుల మీదుగా నగదును అందించారు... మున్సిపల్ కమిషనర్ ప్రమీల తో కలిసి ప్యారా నగర్, దొంతి లేఅవుట్, ఇందిరానగర్, గజ్జలకుంట, రామారావు కాలనీ ప్రశాంత్ నగర్, కృష్ణానగర్ ప్రాంతాలలో స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి లబ్ధిదారులకు పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ బాధ్యతా యుతమైన పాలన అందిస్తూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధిని చేసి చూపెడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో తాము పని చేయడం చాలా సంతోషంగా ఉందని, ప్రతి నెల ఒకటే తేదీ ఉదయమే లబ్ధిదారులు ఇంటికెళ్లి పెన్షన్ నగదును అందించిన ఘనత కూటమి ప్రభుత్వం ధని అన్నారు, యువనేత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగంలో పెను మార్పులను తీసుకొచ్చి ఎంతోమంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన ధ్యేయంగా పనిచేస్తున్నారని, జాబ్ క్యాలెండర్ను ప్రవేశపెట్టి నిరుద్యోగ యువతను ఆదుకుంటున్నారని తెలిపారు... ఈ కార్యక్రమంలో నవీన్ చౌదరి, నౌ షాద్, గౌస్, ఇక్బాల్, సురేందర్ రెడ్డి, రెడ్డి రాయల్, పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు..



## సోమలలో గిరి వలయం

సోమల ఏప్రిల్ 01 మనం న్యూస్:సోమల సోమల సమీపంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన బంగారు తిరుత్తని వద్ద పౌర్ణమి పురస్కరించుకుని భక్తుల ఆధ్వర్యంలో గిరి వలయం నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులు సోముల తిరుపతి రహదారి లోని శ్రీ భూ నీలా సమేత పరుష వెంకటేశ్వర స్వామి ఆలయం వద్దకు చేరుకున్నారు. అక్కడ పూజలు అనంతరం శివనామస్మరణములు గోవింద నామస్మములు చేస్తూ వరసిద్ధి వినాయక స్వామి ఆలయ వద్దకు చేరుకున్నారు. అక్కడ పూజలు నిర్వహించి నరివేపాని కొండ చుట్టూ అష్టదిక్పాలకులకు పూజలు చేస్తూ గిరి వలయం చేశారు. మార్గమధ్యలోని మల్లీశ్వర స్వామి ఆలయం మరియు శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయాల వద్ద కూడా పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద సురయ్య గారి పల్లె భక్తులు జి సి కె ప్రసాద్ అమృత దంపతులు ఏర్పాటుచేసిన అన్నదానం లో భోజనాలు చేసి భక్తులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమాలను శ్రీ పరుస వెంకటేశ్వర స్వామి ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు ఎల్ చంద్రశేఖర్ ఎల్ చిన్నబాబు పర్యవేక్షించారు. ఆలయంలో పూజలను పాగోండ వేణుగోపాల్ నిర్వహించారు. ఆలయం వద్ద శివ సాయి కోలాట బృందం వేసిన ఆటలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్ నడింపల్లి మాజీ సర్పంచ్ సదాశివయ్య లింగయ్య సుబ్రహ్మణ్యం జి సి కె ప్రసాద్ తెలుగు యువత అధ్యక్షుడు మహేంద్ర బాబు శశిధర్ పాల్గొన్నారు.

## శ్రీ వినాయకస్వామిని దర్శించుకున్న రాజస్థాన్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీ ముఖేష్ రాజ్ పురోహిత్



పూతలపట్టు కానిపాకం ఏప్రిల్ 1 మనం న్యూస్: శ్రీ స్వయంభు వరసిద్ధి కాణిపాక వినాయక స్వామిని బుధవారం రాజస్థాన్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ముఖేష్ రాజ్ పురోహిత్ కుటుంబ సమేతంగా వినాయక స్వామిని దర్శించుకున్నారువీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేష వస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, చిత్తూరు కోర్టు సిబ్బంది, తదితరులు ఉన్నారు,

## 26 న జిల్లా పుట్బాల్ అసోషియేషన్ నూతన కమిటిని

తిరుపతి ఏప్రిల్ 1 మనం న్యూస్ : తిరుపతి జిల్లా పుట్బాల్ అసోషియేషన్ 26.04.2026 తేదిన ఆదివారం, నూతన కమిటిని ఎన్ను కోవడం జనరల్ బాడి మీటింగ్ నందు నిర్ణయిం రడం జరిగినది. ఈ ఎన్నికలు, 26వతేది ఏప్రిల్బ26న తిరుపతి శ్రీ శ్రీ నివాస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు జరుపవలయునని తీర్మానించడం అయినది. ఆరోజు ఉదయం 10 గంటలకు నామినేషన్స్ స్వీకరించి, 12 లకు ఎన్నికలు నిర్వహించ బడును. నూతన కమిటిని అదేరోజు సాయంత్రం 3గాలకు ఎన్నికల అనికారి ద్వారా ప్రకటించబడును. ఈ 9963998853, 9573369459 నెంబర్లను సంప్రదించగలరని ఆ ప్రకటన ధ్వారా కోరుతున్నామని తెలిపారు.

## పెన్షన్ల పంపిణీ లో పాల్గొన్న పీఎంకే హుడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు



శాంతిపురం మండలం ఏప్రిల్ 1 మనం న్యూస్: ఎన్టీఆర్ బరోసా పెన్షన్ల పంపిణీకి లో భాగంగా శాంతిపురం మండలం లోని రాళ్ళబూదుగూరు గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమంలో పీఎంకే హుడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు పాల్గొన్నారు, అనంతర ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం పట్ల ప్రభుత్వ నిబద్ధతకు నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిదర్శనమని గ్రామస్తులు తో పేర్కొన్నాను.ఈ కార్యక్రమంలో వృద్ధాప్య, వికలాంగుల, వితంతు తదితర సామాజిక భద్రతా పెన్షన్ల లబ్ధిదారులు ప్రయోజనం పొందారు.ఒక రోజు ముందుగానే పెన్షన్ అందడంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెస్కో డైరెక్టర్లు బసవరాజు , యూనిట్ ఇంచార్జ్ ఆర్ ఎస్ మని,నాయకులు జయరాజ్, కుమార్, వాజిద్,బాబు, గోపినాథ్,ఎం ఆర్ నారాయణ, పరమశివం,కలీం,ఆనంద్ మరియు నాయకులు పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఏకల పల్లె క్వారీ వద్ద ఈతకు వెళ్లి 10వ తరగతి విద్యార్థి అదృశ్యం

- విద్యార్థి కోసం గాలింపు చర్యలు చేపడుతున్న లక్కిరెడ్డిపల్లె అగ్నిమాపక సిబ్బంది



లక్కిరెడ్డిపల్లె మనం న్యూస్ ఏప్రిల్ 01: రాయచోటి పట్టణం మాసాపేటకు చెందిన జాబిద్ అనే 10 వ తరగతి విద్యార్తి ఉదయం 10వ తరగతి పరీక్ష అనంతరం తోటి విద్యార్థులతో కలసి రాయచోటి వేంపల్లి జాతీయ రహదారి మార్గంలోని ఏకిలపల్లె పై భాగంలో ఉన్న క్వారీ వద్ద ఈతకు వెళ్లిన జాబిద్ అనే విద్యార్థి గల్లంతయినట్లు తోటి విద్యార్థులు, స్థానికులు తెలిపారు ఫైరోజ్ మాబ్లోన్ ల కు ముగ్గురు పిల్లలు మధ్యలో పిల్లవాడు జాబిద్ మాసాపేట SRR ZP హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్నాడు. పిల్లవాడి ఆచూకీ కోసం గాలింపు చర్యలో అగ్నిమాక సిబ్బంది తలమునకలై ఉన్నారు తల్లిదండ్రులు బంధువులు పిల్లవాడి ఆచూకీ కనిపించకపోవడంతో శోక సంద్రంలో మునిగిపోయారు

## శ్రీ బంగారమ్మ దేవాలయంలో బాలాలయ స్థాపన ఏర్పాట్లపై అధికారుల పరిశీలన



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 1 (మనంన్యూస్): శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి అనుబంధ దేవాలయమైన శ్రీ బంగారమ్మ దేవాలయంలో తేది ఐదు నుండి ఆరు ఏప్రిల్ వరకు నిర్వహించనున్న బాలాలయ స్థాపన కార్యక్రమం సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి వెంకటేశులు సంబంధిత విభాగాల అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ విభాగం అధికారులకు బాలాలయ ఏర్పాట్లపై పలు సూచనలు జారీ చేశారు. కార్యక్రమంలో అనుబంధ ఆలయాల సహాయ కార్యనిర్వాహణాధికారి హేమమాలిని, పర్యవేక్షకులు రవి, గుమాస్తా లక్ష్మయ్య, ఇన్చార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి, సహాయ ఇంజనీర్ వేణుగోపాల్ రెడ్డి, అసిస్టెంట్ స్థపతి కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరి పాల్గొన్నారు.

## తెల్లవారుజామునుండే పెన్షన్లు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉంది

- మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చప్పిడి రమేష్ నాయుడు



సుండుపల్లి మనం న్యూస్ ఏప్రిల్ 01: పెన్షన్ దారులకు తెల్లవారుజాముండే పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చప్పిడి రమేష్ నాయుడు పేర్కొన్నారు బుధవారం ఉదయం అధికారులతో కలిసి పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు వేసవికాలం ఎండలు విపరీతంగా ఉండటంతో ముందస్తుగానే అధికారులు తెల్లవారుజామునుండే పంపిణీ చేయడం చాలా మంచిదని తెలియజేశారు మండల కేంద్రం సమీపంలోని చెన్నం శెట్టిపల్లిలో విఆర్ఓ రమణ తో కలిసి పెన్షన్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు చెన్నంశెట్టి వెంకటరమణ పసుపులేటి నగేష్ శ్రీనివాసులు నాయుడు తదితరులు పాల్గొన్నారు

## ప్రజాసేవలో నిబద్ధత, పార్టీ కోసం అంకిత భావంతో కష్టపడే నాయకుడు పఠాన్ ఖాదర్ ఖాన్

- బీజేపీ సీనియర్ నేత చల్లపల్లి నరసింహారెడ్డి
- ఉర్దూ అకాడెమీ వైస్ చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా మదనపల్లె బీజేపీ నాయకులు ఆయనను ఘనంగా సన్మానం



మదనపల్లి, ఏప్రిల్ 1,మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీలో సమర్థవంతమైన నాయకుల్లో పఠాన్ ఖాదర్ ఖాన్ ఒకరని చల్లపల్లి నరసింహారెడ్డి పేర్కొన్నారు. రాజంపేట పార్లమెంటు ప్రధాన కార్యదర్శిగా ఆయన చేసిన సేవలకు గుర్తింపుగానే రాష్ట్ర ప్రభుత్వం ఉర్దూ అకాడెమీ వైస్ చైర్మన్ పదవిని అప్పగించిందన్నారు. కష్టపడి పని చేసే కార్యకర్తలకు తాము నమ్ముకున్న పార్టీలో సముచిత స్థానం లభిస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.మదనపల్లెలో చల్లపల్లి నరసింహారెడ్డి నివాసంలో నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమంలో విజయభారతి విద్యాసంస్థల అధినేత సేతు నల్లుస్వామి సమక్షంలో ఖాదర్ ఖాన్‌ను దుశ్శాలువతో సన్మానించి, పూలమాలలు వేసి ఘనంగా అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ అజ్మతుల్లా ఖాన్, ఆకుల కృష్ణమూర్తి, బర్నేపల్లి రవికుమార్, వర్మ, పూల నాగరాజు, భవానీ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు డాక్టర్ అజ్మతుల్లా ఖాన్ మాట్లాడుతూ, అధికారంలో ఉన్నా లేక ప్రతిపక్షంలో ఉన్నా తెలుగుదేశం పార్టీ కోసం నిరంతరం కృషి చేసే అంకితభావం గల నాయకుడు పఠాన్ ఖాదర్ ఖాన్ అని కొనియాడారు. సమాజ సేవ, మానవతా దృక్పథంతో అందరికీ అందుబాటులో ఉండే నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని అన్నారు.ఉర్దూ అకాడెమీ వైస్ చైర్మన్‌గా ముస్లిం మైనారిటీల సంక్షేమం, విద్యాభివృద్ధి, అభ్యున్నతి కోసం కృషి చేసి తనదైన ముద్ర వేయాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బండారుపల్లిలోఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



ఏర్పేడు,ఏప్రిల్ 1 (మనంన్యూస్): శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామంలో బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి హాజరై లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పేదలకు అందిస్తున్న అతిపెద్ద నగదు బదిలీ పథకం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లని పేర్కొన్నారు. ప్రతి నెల మొదటి తేదీన స్వర్ణ గ్రామ సిబ్బంది లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పెన్షన్లు అందజేస్తున్నారని తెలిపారు. గత ఇరవై రెండు నెలల్లో అరవై వేల మూడు వందల నలభై ఏడు కోట్ల రూపాయలను ఈ పథకం ద్వారా పేదలకు పంపిణీ చేసినట్టు, దేశంలో ఇంత పెద్ద మొత్తంలో నగదు బదిలీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం మరొకటి లేదని అన్నారు. ఈ ఏప్రిల్ నెలలో సుమారు అరవై మూడు లక్షల మందికి పెన్షన్లు పంపిణీ చేయడానికి రెండు వేల ఏడు వందల ఇరవై నాలుగు కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేసినట్టు తెలిపారు. అదేవిధంగా సూపర్ సిక్స్ హామీలలో భాగంగా తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు ప్రయాణం, శ్రీ శక్తి పథకం, ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ వంటి పథకాలను అమలు చేస్తున్నట్టు వివరించారు. యువతకు ఉపాధి కల్పనలో భాగంగా ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో పెట్టుబడులు తీసుకొచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. ప్రజల సేవలో నిరంతరం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ కన్వీనర్లు శంకర్ రెడ్డి, మునికృష్ణ, పార్టీ నాయకులు మునికృష్ణారెడ్డి, దామోదర్ రెడ్డి, మురళి, సురేంద్ర చంద్ర, స్వర్ణ గ్రామ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.